
E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 11-07-2025 (వారం) శుక్రవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com

ఆ ఒక్కచోటే 14,542మంది మహిళల్లో క్యాన్సర్ అనుమానిత లక్షణాలు! » 2లో





# భారత్ అమెరికా ట్రేడ్ డీల్.. మరోసారి ఇరు దేశాల మధ్య చర్చలు !

ఈ-కబురు, : భారత్ అమెరికాల ట్రేడ్ డీల్ తుది దశకు చేరుకున్నట్టు తెలుస్తోంది. వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాలు గతంలో అనేక మార్లు చర్చలు జరిపాయి. అయితే అగ్రిమెంట్‌పై ఇప్పటి వరకు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ క్రమంలోనే ట్రేడ్ డీల్ పై మరోసారి చర్చలు జరిపేందుకు భారత ప్రతినిధి బృందం వచ్చే వారం యూఎస్ కు వెళ్లనున్నట్టు సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ చర్చలు ప్రధానంగా వ్యవసాయంపై జరనున్నట్టు వెల్లడించాయి. అనంతరం వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాలు

తరువాయి 2లో

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42%కోటా



- » పంచాయతీరాజ్ చట్ట సవరణకు త్వరలో ఆర్డినెన్స్
- » సీఎం అధ్యక్షతన జరిగిన భేటీలో కేబినెట్ కీలక నిర్ణయాలు
- » వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం, వాకిటి
- » త్వరలో 22,033 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు..జాబ్ కేలండర్ రెడీ
- » పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సత్వరమే పూర్తి
- » మత్స్యశాఖ బడ్జెట్ రూ.19 కోట్ల నుంచి రూ.122 కోట్లకు పెంపు
- » గోశాలల ఏర్పాటు,నిర్వహణపై సీఎస్ నేతృత్వంలో కమిటీ

ఈకబురు, : రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే ఆధారంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణకు త్వరలో ఆర్డినెన్స్ తీసుకురావాలని తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో సమావేశమైన కేబినెట్.. పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీ అనంతరం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

తరువాయి 2లో

# భారత్ చేరుకున్న ప్రధాని

## మోడీ.. 8 రోజుల పర్యటన హైలెట్స్


తరువాయి 2లో




ఈ-కబురు, : భారత ప్రధాని నరేంద్ర మోడీ 8 రోజుల విదేశీ పర్యటన ముగించుకుని ఈ రోజు ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. చివరగా నిన్న నమీబియాలో పర్యటించిన ఆయన ప్రత్యేక విమానంలో భారత్ తిరిగి వచ్చారు. ఈ పర్యటనలో ప్రధాని మోడీ అరుదైన రికార్డు ను సైతం నెలకొల్పాడు. గత దశాబ్దంలో ఆయన చేసిన అత్యంత సుదీర్ఘ విదేశీ పర్యటన గా గుర్తింపు దక్కింది. ఈ నెల 2న ప్రారంభం అయిన ఈ పర్యటన నిన్నటితో ముగిసింది. అయితే ఈ పర్యటనలో ప్రధాని మోడీ అనేక కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు.. మూడు దేశాల నుంచి అత్యున్నత పురస్కారాల )ను అందుకున్నారు. అలాగే మూడు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని ఘనా సందర్శించడం ఇదే మొదటిసారి గా నిలిచింది. ఘనా అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు, ఆర్థిక, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారం పై దృష్టి పెట్టాయి.

అలాగే 1999 తర్వాత భారత ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాన్ని సందర్శించారు. ఇరు దేశాల మధ్య ఆరోగ్యం, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ రంగాల్లో సహకారం పై చర్చలు జరిగ్గా.. ఆరు ఒప్పందాలు కుదిరాయి. రియో డి జనీరోలో 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని పాల్గొన్న అనంతరం బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వాతో చర్చలు జరిపారు. రక్షణ, వాణిజ్యం, గ్లోబల్ సౌత్ దేశాలతో సహకారంపై ఇరు దేశాలు దృష్టి సారించాయి. అలాగే నమీబియా పర్యటనలో వజ్రాల వ్యాపారం, ఆర్థిక సంబంధాలపై ఒప్పందాలు కీలక ఒప్పందాలు కుదిరాయి. అలాగే 17 విదేశీ పార్లమెంట్‌లలో ప్రసంగించిన ప్రధాని మోడీ రికార్డు సృష్టించారు. ఈ పర్యటనలో బహుముఖ ఒప్పందాలు, భారత్‌ను గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టే దిశగా కీలక చర్చలు జరిగాయి.

## కరుణ్ నాయర్ 'నెంబర్ 3' ప్లేయర్ కాదు: మాజీ క్రికెటర్ » 6లో



## విడాకుల వార్తలపై స్పందించిన నయనతార.. ఫొటోతో సమాధానం » 5లో



## 100 ఏళ్లయినా ఏఐ ఈ పని చేయలేదు: బిల్‌గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు » 4లో



# 230 సూర్యోదయాలు 96 లక్షల కి.మీల ప్రయాణం!



ఈకబురు, :: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం అనేక పరిశోధనలు చేస్తున్న విషయం తెలిసిందే. జూన్ 25న రోదసిలోకి వెళ్లిన ఈ బృందం.. గడిచిన రెండు వారాల్లో సుమారు 100 లక్షల కి.మీ మేర ప్రయాణించింది. అంతేకాకుండా 230 సూర్యోదయాలను చూసినట్లు యాక్సియం స్పేస్ (Axiom Space) వెల్లడించింది. త్వరలోనే భూమికి తిరిగిరానున్న శుభాంశు బృందం నాసా ప్రకటన కోసం వేచిచూస్తోంది.

"యాక్సియం4 బృందం దాదాపు 230 సార్లు భూమిని చుట్టివచ్చింది. వారు ఆరు మిలియన్ మైళ్ల (96.5 లక్షల కి.మీ) కంటే ఎక్కువ ప్రయాణించారు. భూమికి 250 మైళ్ల ఎత్తులో ఉండి.. తీరిక సమయాల్లో ఫొటోలు, వీడియోలు తీస్తూ సరదాగా గడిపింది. భూమిపై ఉన్న తమ ప్రియమైన వారితో సంభాషించడంతోపాటు మన గ్రహాన్ని వారి కెమెరాల్లో బంధించారు. రోజూవారీ బిజీ షెడ్యూల్ నుంచి ఇవి కాస్త ఉపశమనం కలిగిస్తాయి'' అని యాక్సియం స్పేస్ ఓ ప్రకటనలో

తరువాయి 2లో



## అందరూ సహకరించండి: స్పీకర్ ప్రసాద్ కుమార్ రిక్వెస్ట్ » 2లో



## ఫోర్జరీ సంతకాలు, నిధుల దుర్వినియోగం: హెచ్‌సీఏ అధ్యక్షుడి అరెస్ట్‌పై సీఐడీ ప్రకటన » 3లో

# మీ బిడ్డల భవిత.. నా బాధ్యత

- » విద్యార్థులపై ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులూ శ్రద్ధ చూపాలి
- » విద్యార్థుల హాజరు తెలుసుకోవడానికి కొత్త యాప్
- » ప్రభుత్వ బడుల్లో సీట్లు లేవు అని బోర్డు పెట్టే పరిస్థితి రావాలి
- » రాష్ట్రవ్యాప్తంగా 2.20 కోట్ల మందితో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్



ఈ కబురు, అనంతపురం : 8వ తరగతి గదిలో సీఎం చంద్రబాబు పుస్తకం అందుకుని వనరుల సంరక్షణ, ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై విద్యార్థులకు పాఠాలు బోధించారు. సహజ వనరులను జాగ్రత్తగా వాడుకోకపోతే భవిష్యత్తు తరాలు దెబ్బతింటాయంటూ ఓ కథ చెప్పారు. 'మోనాకు ఒక కల వచ్చింది. భూమిపై ఉన్న నీరంతా ఇంకిపోయాయి. తాగేందుకు నీరు లేదు. చెట్లన్నీ ఎండిపోయాయి. తినడానికి తిండిలేక చాలా ఇబ్బందులొచ్చాయి. తనకు వచ్చిన పీడకలను తల్లికి చెప్పింది. అప్పుడు వాళ్ల అమ్మ.. మనం తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే భూమిపై వనరులు నిజంగానే దెబ్బతింటాయని, వాటిని జాగ్రత్తగా వాడుకోవాలని చెప్పింది' అని చంద్రబాబు విద్యార్థులకు వివరించారు.

నేను ముఖ్యమంత్రిగా 12సార్లు డీఎస్సీ నిర్వహించి 1.66 లక్షల మందికి ఉద్యోగాలిచ్చా. గత ప్రభుత్వం ఒక్క టీచర్‌నూ నియమించలేదు. పైగా మరుగుదొడ్ల ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాలంటూ ఉపాధ్యాయులను నానా ఇబ్బందులు పెట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు పూర్తి చేశాం.

తరువాయి 3లో

## చక్రవర్తి అవసరం లేదన్న బ్రెజిల్.. 50 శాతం సుంకం విధించిన ట్రంప్ » 3లో





## బిహార్ ఓట్లపై ఈసీ రాజ్యాంగం ప్రకారమే ముందుకెళ్తోంది: సుప్రీం » 2లో

మొదటి పేజీ తరువాయి

# 230 సూర్యోదయాలు..
## 96 లక్షల కి.మీల ప్రయాణం!




ఈకబురు, :: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం అనేక పరిశోధనలు చేస్తున్న విషయం తెలిసిందే. జూన్ 25న రోదసిలోకి వెళ్లిన ఈ బృందం.. గడిచిన రెండు వారాల్లో సుమారు 100 లక్షల కి.మీ మేర ప్రయాణించింది. అంతేకాకుండా 230 సూర్యోదయాలను చూసినట్లు యాక్సియం స్పేస్ (Axiom Space) వెల్లడించింది. త్వరలోనే భూమికి తిరిగిరానున్న శుభాంశు బృందం నాసా ప్రకటన కోసం వేచిచూస్తోంది.

"యాక్సియం4 బృందం దాదాపు 230 సార్లు భూమిని చుట్టివచ్చింది. వారు ఆరు మిలియన్ మైళ్ల (96.5 లక్షల కి.మీ) కంటే ఎక్కువ ప్రయాణించారు. భూమికి 250 మైళ్ల ఎత్తులో ఉండి.. తీరిక సమయాల్లో ఫొటోలు, వీడియోలు తీస్తూ సరదాగా గడిపింది. భూమిపై ఉన్న తమ ప్రియమైన వారితో సంభాషించడంతోపాటు మన గ్రహాన్ని వారి కెమెరాల్లో బంధించారు. రోజూవారీ బిజీ షెడ్యూల్ నుంచి ఇవి కాస్త ఉపశమనం కలిగిస్తాయి" అని యాక్సియం స్పేస్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

బయోమెడికల్ సైన్స్, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, న్యూరో సైన్స్, వ్యవసాయం, అంతరిక్ష సాంకేతికత వంటి 60కిపైగా పరిశోధనలపై ఈ బృందం పని చేసిందని యాక్సియం 4 పేర్కొంది. భవిష్యత్తులో చేపట్టే అంతరిక్ష పరిశోధనలకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపింది. మధుమేహ నిర్వహణ, మెరుగైన క్యాన్సర్ చికిత్సలు, మానవ ఆరోగ్యం పర్యవేక్షణ పురోగతికి కీలకంగా మారనున్నాయని తెలిపింది.

ఇదిలా ఉంటే, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం.. భూమికి దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న దిగువ కక్ష్యలో పరిభ్రమిస్తుంది. ఇది భూమి చుట్టూ ఒకసారి తిరగడానికి 93 నిమిషాలు పడుతుంది. అంటే రోజుకు 15.5 సార్లు భూమిని చుట్టేస్తుంది. అమెరికా, రష్యా, జపాన్, ఐరోపా, కెనడా సంయుక్తంగా దీన్ని నిర్వహిస్తుంటాయి. అనేకమంది శాస్త్రవేత్తలు భూమి నుంచి ఐఎస్ఎస్‌కు వెళ్లి కొన్ని రోజులు/ నెలల పాటు అక్కడ పరిశోధనలు సాగిస్తుంటారు.

# ఆ ఒక్కచోటే 14,542మంది
## మహిళల్లో క్యాన్సర్ అనుమానిత లక్షణాలు!



ఈకబురు, ముంబయి: మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో క్యాన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు సంజీవని పథకంలో భాగంగా అధికారులు జరిపిన స్క్రీనింగ్ పరీక్షల్లో ఈ విషయం వెల్లడైనట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ప్రకాశ్ అబిత్కర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మహారాష్ట్ర అసెంబ్లీకి ఇచ్చిన లిఖిత పూర్వక ప్రకటనలో ఈ విషయాలను వెల్లడించారు. మార్చి 8 నుంచి మొత్తంగా 2,92,996 మందికి సర్వే నిర్వహించగా.. క్యాన్సర్ లక్షణాలకు సంబంధించి ఇచ్చిన ప్రశ్నపత్రానికి మహిళలు సమాధానాలిచ్చారని మంత్రి పేర్కొన్నారు. వీరిలో 14,542 మంది మహిళల్లో క్యాన్సర్ తరహా లక్షణాలు గుర్తించినట్లు ఆయన తెలిపారు.

కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారుగా...: కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

స్క్రీనింగ్, టెస్టుల అనంతరం ముగ్గురికి గర్భాశయ క్యాన్సర్, ఒకరికి రొమ్ము క్యాన్సర్, ఎనిమిది మందికి నోటి క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధరణ అయిందని మంత్రి పేర్కొన్నారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించి చికిత్స చేసేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ చొరవతో హింగోలిలో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అయితే, మహిళలకు ప్రత్యేక క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ లేదని మంత్రి స్పష్టం చేశారు. క్యాన్సర్ నిర్ధరణ కోసం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, స్క్రీనింగ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

అలాగే, జిల్లా ఆసుపత్రులు, వైద్య కళాశాల ఆస్పత్రుల్లో క్యాన్సర్‌కు చికిత్స అందించనున్నట్లు వెల్లడించారు. టాటా మెమోరియల్ ఆస్పత్రి నుంచి శిక్షణ పొందిన 'క్యాన్సర్ వారియర్స్' ప్రతి నెలా నిపుణులతో కలిసి రెండుసార్లు 11 ఆస్పత్రులను సందర్శిస్తారని అసెంబ్లీకి తెలిపారు. ఎనిమిది జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ కీమోథెరపీ కేంద్రాలను ప్రారంభించామని, అన్ని జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

మొదటి పేజీ తరువాయి

# భారత్ అమెరికా ట్రేడ్ డీల్..
## మరోసారి ఇరు దేశాల మధ్య చర్చలు !



ఈకబురు, : భారత్ అమెరికాల ట్రేడ్ డీల్ తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాలు గతంలో అనేక మార్లు చర్చలు జరిపాయి. అయితే అగ్రిమెంట్‌పై ఇప్పటి వరకు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ క్రమంలోనే ట్రేడ్ డీల్ పై మరోసారి చర్చలు జరిపేందుకు భారత ప్రతినిధి బృందం వచ్చే వారం యూఎస్ కు వెళ్లనున్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ చర్చలు ప్రధానంగా వ్యవసాయంపై జరనున్నట్లు వెల్లడించాయి. అనంతరం వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాలు అంగీకరించే చాన్స్ ఉన్నట్లు సమాచారం. భారత చర్చల బృందానికి చీఫ్ నెగోషియేటర్, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ బృందం ఇప్పటికే మూడుసార్లు వాషింగ్టన్‌కు ప్రయాణించింది. ఈ నేపథ్యంలోనే మరోసారి పర్యటించనుండటంతో ఉత్కంఠ నెలకొంది. భారత్, అమెరికాల మధ్య వాణిజ్యంపై ఈ టూర్‌ను ఎంతో కీలకంగా భావిస్తున్నారు.అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి అగర్వాల్ చెప్పారు.

ఈ ఒప్పందం మొదటి దశ సెప్టెంబర్అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి ముందు రెండు దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. త్వరలోనే దీనిపై క్లారిటీ వస్తుందని ఆశిస్తున్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే చిలీ, పెరూతో సహా లాటిన్ అమెరికన్ దేశాలతోనూ వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నామన్నారు.

అమెరికా భారతదేశంతో వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయడానికి చాలా దగ్గరగా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తెలిపారు. అయితే అమెరికా నుండి వస్తువులకు తమ మార్కెట్లను తెరవాలని భారత ప్రతినిధులు ప్రతిపాదించారు. కానీ యూఎస్ అంగీకరించిన దానిలో పాడి, వ్యవసాయం వంటి కొన్ని రంగాలు లేవు. అయితే తాజా చర్చల్లోనైనా భారత ప్రతిపాదనకు ట్రంప్ అంగీకరిస్తారా లేదా అనే దానికి సందిగ్ధత నెలకొంది. ఈ రంగాలకు బదులుగా దుస్తులు, పాదరక్షల వంటి రంగాలపై అమెరికా పన్నులను తగ్గిస్తుందని భావిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

# బిహార్ ఓట్లపై ఈసీ రాజ్యాంగం ప్రకారమే ముందుకెళ్తోంది: సుప్రీం



**ఈ-కబురు, : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయం బిహార్ రాజకీయాల్లో వివాదాస్పదమవుతోంది. దీనిని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టు ను ఆశ్రయించగా.. అక్కడ చుక్కెదురైంది. ఈసీ చర్యను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. ఇది రాజ్యాంగం ప్రకారం జరుగుతోన్న ప్రక్రియేనని వ్యాఖ్యానించింది. అయితే ఎన్నికల ముందు నిర్వహించడాన్ని మాత్రం ప్రశ్నించింది**

**"ఈ ప్రక్రియలో ఎలాంటి తప్పు లేదు. అయితే.. ఇక్కడ సమస్యంతా చేపడుతున్న సమయం.. దాని చెల్లుబాటు గురించే. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒక వ్యక్తి ఓటును కోల్పోతే.. దాని గురించి అడిగేందుకు సదరు వ్యక్తికి సమయం ఉండదు. ఒకసారి ఓటర్ల జాబితా ఖరారైన తర్వాత కోర్టులు ఆ అంశం జోలికి వెళ్లవు. ఓటు కోల్పోయిన వ్యక్తి ఎన్నికల ముందు ఆ సవరించిన జాబితాను సవాలు చేసేందుకు వీలు ఉండదు. ఇలాంటి ప్రక్రియతో మన దేశ పౌరులు కాని వారికి ఆ జాబితా చోటు ఉండదు. ఇది రాజ్యాంగబద్ధమే అయినప్పటికీ.. మీరు ఈ సవరణ నిర్వహిస్తోన్న సమయమే ఇక్కడ ప్రశ్నార్థకంగా మారింది. దీనిని ఎన్నికలతో సంబంధం లేకుండా వేరుగా నిర్వహించాలి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా కోర్టు మూడు ప్రశ్నలు సంధించింది. ఈ ప్రక్రియ నిర్వహించడానికి ఈసీకి ఉన్న అధికారం.. ఈ సవరణ ప్రక్రియ చెల్లుబాటు.. నిర్వహిస్తున్న సమయంపై వివరణ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది.**

**దాదాపు 20 ఏళ్ల క్రితం ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగింది. ఈ క్రమంలో మరోసారి సవరణలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. ఎన్నికల సంఘం ఎంచుకున్న సమయంపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన బిహార్‌నే తొలుత ఎంచుకోవడం విమర్శలకు తావిస్తోంది. ముస్లింలు, వలస కార్మికులు, దళితులను ఓటర్ల జాబితా నుంచి మినహాయించేందుకే కేంద్రం కనుసన్నల్లో ఈసీఐ ఈ వ్యూహాన్ని అమలుచేస్తోందని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్ ఆరోపిస్తోంది. అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ ఈసీఐ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. తాజాగా విచారణ జరిగింది. ఇదే అంశంపై సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.**

మొదటి పేజీ తరువాయి

# స్థానిక ఎన్నికల్లో
## బీసీలకు 42%కోటా



ఈకబురు, : రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే ఆధారంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణకు త్వరలో ఆర్డినెన్స్ తీసుకురావాలని తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో సమావేశమైన కేబినెట్..పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది.

భేటీ అనంతరం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి విలేకరులకు వివరాలు వెల్లడించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీతో పాటు కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో కుల గణన నిర్వహించడాన్ని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును శాసనసభలో ఆమోదించి, గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయం గుర్తు చేశారు. సీఎం, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, ఇతర మంత్రులు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ పలువురు కేంద్రమంత్రులు, సంబంధిత అధికారులతో దీనిపై అనేకసార్లు చర్చించినా కొర్రీలు వేస్తూ కాలయాపన చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ భేటీకి అడ్వొకేట్ జనరల్‌ను కూడా ఆహ్వానించి ఆయన సలహాలు తీసుకుని, న్యాయపరమైన చిక్కులు రాకుండా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎన్నికలకు ఇబ్బందులు ఎదురవకుండా రాజకీయ పార్టీలు కూడా చిత్తశుద్ధితో సహకరించాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈడబ్ల్యూఎస్ కోటాతో కలిపి ఇప్పటికే రాష్ట్రంలో 62 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, రిజర్వేషన్లపై 50 శాతం క్యాప్ నిబంధన దేశంలో ఎప్పుడో పోయిందని అన్నారు.

కేబినెట్ నిర్ణయాలు 96% అమలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దీనికి ముందు వరకు జరిగిన 18 మంత్రివర్గ సమావేశాల్లో 327 అంశాలపై చర్చించి 321 అంశాలపై నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. తాజాగా జరిగిన 19వ సమావేశంలో ఆ నిర్ణయాల అమలులో పురోగతిపై విస్తృతంగా చర్చించామని, 96 శాతం అంశాలకు సంబంధించి జీవోలు జారీ చేసి అమలు దశకు తీసుకెళ్లినట్టు తేలిందని చెప్పారు. కాగా ప్రతి రెండు వారాలకు ఒకసారి కేబినెట్ సమావేశం నిర్వహించాలన్న ప్రభుత్వ ఆలోచన మేరకు మళ్లీ ఈ నెల 25న మంత్రివర్గ భేటీ జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి 3 నెలలకోసారి ఆ కాల వ్యవధిలో జరిగే ఆరు కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును సమీక్షించాలని కూడా నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు చేరవేసే వ్యవస్థ పనితీరును మళ్లీ కేబినెట్‌లోనే ఇలా సమీక్షించడం దేశంలోనే తొలిసారి అని అన్నారు.

ఈ వర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థులకు 50% సీట్లు

రాష్ట్రంలోని అమిటీ, సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ విద్యా సంస్థలకు వర్సిటీలుగా గుర్తింపు కల్పించాలని కేబినెట్ నిర్ణయించినట్టు పొంగులేటి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 15 ఉత్తమ వర్సిటీల్లో అమిటీ 11/12వ స్థానంలో ఉందన్నారు.

సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీ సైతం అన్ని రంగాల్లో నైపుణ్యాభివృద్ధికి శిక్షణ ఇవ్వనుందని చెప్పారు. సీఎం, డిప్యూటీ సీఎం, సీఎస్ చొరవతో ఈ వర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయించడానికి ఆ సంస్థల యాజమాన్యాలు అంగీకరించాయని తెలిపారు.

మార్చిలోగా మొత్తం లక్ష ఉద్యోగాల భర్తీ

ఈ ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, వీటితో పాటు మరో 17,084 ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందని పొన్నం చెప్పారు. ఇక కొత్తగా 22,033 ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్లు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని, ఈ మేరకు జాబ్ కేలెండర్ సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. వచ్చే మార్చిలోగా మొత్తం లక్ష ఉద్యోగాలను భర్తీ చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించామన్నారు. ఎస్సీల వర్గీకరణ సమస్యతో నోటిఫికేషన్ల జారీలో కొంత జాప్యం జరిగిందని ఆయన వివరించారు.

రాష్ట్రంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన మిగులు భూసేకరణను సత్వరం పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. అనంతరం ఆ ప్రాజెక్టుల పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్టు పొంగులేటి వెల్లడించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జెడ్పీటీసీలకు జిల్లా యూనిట్‌గా, జెడ్పీ చైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా పరిగణించి బీసీ రిజర్వేషన్లు కల్పిస్తారు.

సంగారెడ్డి జిల్లాలో ఇటీవల కొత్తగా ఏర్పడిన జిన్నారం, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలో చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

4 చోట్ల అత్యాధునిక గోశాలలు


రాష్ట్రంలో అధునాతనంగా గోశాలల ఏర్పాటు, నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ కమిటీ వచ్చే కేబినెట్ సమావేశంలోపు తమ నివేదికను అందించాలని గడువు నిర్ణయించింది. సీఎం ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ రూపొందించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను, కొత్తగా నిర్మించే గోశాల డిజైన్లను మంత్రివర్గ భేటీలో ప్రదర్శించారు. రాష్ట్రంలో 306 గోశాలలున్నాయి. కగా హైదరాబాద్‌లో ఎన్కేపల్లి, వెటర్నరీ యూనివర్సిటీ, వేములవాడ, యాదగిరిగుట్టలో అత్యాధునికంగా గోశాలలు నిర్మించాలని నిర్ణయించారు. వీటితో పాటు రాష్ట్రంలో ఉన్న గోశాలల రిజిస్ట్రేషన్లు, వాటి నిర్వహణపై సమగ్ర విధాన పత్రం రూపొందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మత్స్యకార సొసైటీలకు పర్సన్ ఇన్‌చార్జిలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. చెరువులు, కుంటల్లో 80-110 మి.మీ. సైజు గల 82 కోట్ల చేప పిల్లలను విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన బడ్జెట్‌ను రూ.19 కోట్ల నుంచి రూ.122 కోట్లకు పెంచాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెంపునకు సంస్కరణలు

వివిధ ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వీలుగా వారి ఆధార్, పూర్తి వివరాలు సేకరించాలని ఆర్థిక శాఖను మంత్రివర్గం ఆదేశించింది.

ప్రభుత్వ ఉద్యోగుల హాజరుతో పాటు విధి నిర్వహణలో జవాబుదారీతనం పెంచేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉద్యోగులకు సంబంధించి నియమించిన అధికారుల కమిటీకి ఈ బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. రెండు నెలల్లో పూర్తిస్థాయి నివేదికను

# అందరూ సహకరించండి:
## స్పీకర్ ప్రసాద్ కుమార్ రిక్వెస్ట్



ఈకబురు,: ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లెజిస్లేటివ్ మీడియా అడ్వజరీ నూతన కమిటీ మొదటి సమావేశం బుధవారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ లెజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ ఛైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో ఛైర్మన్ పరిపూర్ణాచారి, సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభకు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసన సభ, శాసన మండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ, శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయని అన్నారు. దీంతో కొన్ని చేర్పులు మార్పులు కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

కమిటీ ఛైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో లెజిస్లేటివ్ సెక్రటరీ డా.వి.నరసింహాచార్యులు, కమిటీ కో ఛైర్మన్ పరిపూర్ణాచారి, సభ్యులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి జోనల్ కమిషనర్ లాగిన్ ఓపెన్ చేసే యత్నం
# పట్టించిన ఓటీపీ - కంప్యూటర్ ఆపరేటర్ సస్పెండ్



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం

## • జిహెచ్ఎంసిలో కాంట్రాక్టు ఉద్యోగుల హవా..

ఈకబురు, శేరిలింగంపల్లి : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాల్లో కాంట్రాక్టు ఉద్యోగుల హవా కొనసాగుతుంది. ఎటువంటి కనీస అర్హత లేని కాంట్రాక్టు ఉద్యోగుల సైతం ఉన్నతాధికారుల విధులు నిర్వహిస్తున్నారు. భవన నిర్మాణ అనుమతుల దగ్గర నుంచి ఇంటి నెంబర్ల జారీ.. పన్ను మదింపు.. ఓసీల జారీ.. తదితర కీలక ఫైళ్లను అక్రమ మార్గంలో కాంట్రాక్టు ఉద్యోగులు క్లియరెన్స్ ఇస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. తాజాగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఓ కాంట్రాక్టు ఉద్యోగి అర్ధరాత్రి ఏకంగా జోనల్ కమిషనర్ లాగిన్ తెరిచేందుకు ప్రయత్నించి పట్టుబడడం చర్చనీయాంశంగా మారింది. జోనల్ కమిషనర్ అప్రమత్తతతో కంప్యూటర్ ఆపరేటర్ పట్టుపడడం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో హాట్ టాపిక్ గా నిలిచింది. అర్ధరాత్రి తన లాగిన్ ఓపెన్ చేసేందుకు ఓ కంప్యూటర్ ఆపరేటర్ ప్రయత్నించగా జోనల్ కమిషనర్ కు ఓటిపి వెళ్ళింది. దీనిపై అప్రమత్తమైన జోనల్ కమిషనర్ విచారణ చేపట్టి తన లాగిన్ ఓపెన్ చేసేందుకు ప్రయత్నించిన కంప్యూటర్ ఆపరేటర్ ను సస్పెండ్ చేశారు. శేరిలింగంపల్లిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో అభిలాష్ అనే కాంట్రాక్టు ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సాధారణ కంప్యూటర్ ఆపరేటర్ విధులు నిర్వహిస్తున్న అభిలాష్ వారం రోజుల క్రితం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే కి సంబంధించిన ఐడి నుండి అర్ధరాత్రి లాగిన్ చేసేందుకు ప్రయత్నించాడు. అభిలాష్ లాగిన్ కోసం ప్రయత్నించిన వెంటనే జోనల్ కమిషనర్ ఫోన్ కు ఓటీపీ వెళ్ళింది. దీంతో అప్రమత్తమైన జోనల్ కమిషనర్ లాగిన్ కాకుండా అడ్డుకున్నారు. అనంతరం తన ఐడి ద్వారా అర్ధరాత్రి ఎవరు లాగిన్ అయ్యేందుకు ప్రయత్నించారనే విషయమై కార్యాలయంలో ఆరా తీయడంతో పాటు, జిహెచ్ఎంసి ఐటీ వింగ్ లో ఫిర్యాదు చేశారు. కాగా కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న అభిలాష్ ఈ ప్రయత్నం చేశాడని గుర్తించి, విచారించగా... తానే లాగిన్ కు ప్రయత్నించినట్లు సదరు ఉద్యోగి జోనల్ కమిషనర్ కు చెపినట్టు తెలుస్తుంది. ఓ సిటీ ప్లానర్ లాగిన్ కి బదులుగా జోనల్ కమిషనర్ లాగిన్ లోకి తప్పుగా వెళ్ళినట్లు అభిలాష్ చెప్పినట్టు సమాచారం. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జోనల్ కమిషనర్ వెంటనే సదరు ఉద్యోగిని విధుల నుంచి తొలగించినట్లు విశ్వసనీయ సమాచారం. తాను శేరిలింగంపల్లిలో పనిచేసినంత కాలం జోనల్ పరిధిలో ఎక్కడా కనిపించవద్దంటూ కమిషనర్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తుంది.

### అక్రమ ఫైల్స్ కు మోక్షం కోసమేనా... ?

కాగా జోనల్ కమిషనర్ లాగిన్ కోసం అర్ధరాత్రి ఓ కంప్యూటర్ ఆపరేటర్ ప్రయత్నించడం సంచలనంగా మారింది. పట్టుబడిన కంప్యూటర్ ఆపరేటర్ ఓ సిటీ ప్లానర్ లాగిన్ ఓపెన్ చేసే క్రమంలో తప్పుగా జోనల్ కమిషనర్ లాగిన్ ఓపెన్ చేసినట్లు ఒప్పుకోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. సిటీ ప్లానర్ లాగిన్ సైతం కంప్యూటర్ ఆపరేటర్ ఏవిధంగా ఓపెన్ చేస్తున్నాడు అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. గతంలో టౌన్ ప్లానింగ్ అధికారుల లాగిన్ లు సైతం పట్టుబడిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఓపెన్ చేసినట్లు విచారణలో తెలినట్లు తెలుస్తుంది. జోనల్ కార్యాలయంలో నాలుగు సర్కిల్ లకు సంబంధించిన బహుళ అంతస్థుల భవన నిర్మాణ అనుమతులు, ఓసీల మంజూరు, ఎక్కువ విస్తీర్ణంలో ఉండే సముదాయాల ఆస్తి పన్ను విధింపు, ఇంటి నెంబర్ల నిలుపుదల వంటి పనులు లాగిన్లతో చేపడుతారు. నిబంధనలు పాటించని అక్రమ ఫైల్స్ కు క్లియరెన్స్ కోసమే అధికారుల పాస్ వర్డ్ తో ఉద్యోగి లాగిన్ అయ్యాడని అనుమానిస్తున్నారు. గతంలో ఈ విధంగా అధికారుల లాగిన్లతో ఏవైనా అక్రమ ఫైలకు మోక్షం కలిగించారా అనే అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# ఫోర్జరీ సంతకాలు, నిధుల దుర్వినియోగం: హెచ్‌సీఏ అధ్యక్షుడి అరెస్టుపై సీఐడీ ప్రకటన

ఈ-కబురు, హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్మోహన్‌రావు (Jagan Mohan Rao) అరెస్టుపై సీఐడీ ప్రకటన చేసింది. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించారు. గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌కు అందించారు. ఆ పత్రాలను ఉపయోగించి జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడయ్యారు. ఆ తర్వాత నిధుల దుర్వినియోగం జరిగిందని టీసీఏ అధ్యక్షుడు గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. జగన్మోహన్‌రావుకు హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాసరావు, సీఈవో సునీల్ సహకరించినట్టు సీఐడీ గుర్తించింది. దీంతో హెచ్‌సీఏ అధ్యక్షుడితో పాటు శ్రీనివాసరావు, సునీల్, రాజేందర్ యాదవ్, కవితను అరెస్టు చేసినట్టు సీఐడీ తెలిపింది.



# చక్రవర్తి అవసరం లేదన్న బ్రెజిల్.. 50 శాతం సుంకం విధించిన ట్రంప్



ఈకబురు, : బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో ను వేధిస్తున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపించారు. ఈ కారణంతో ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల తమ విధానాలను వ్యతిరేకించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తానంటూ ట్రంప్ హెచ్చరించారు. దీనికి ప్రతిస్పందనగా ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఇలా సుంకాలు విధించడం గమనార్హం.

ఆగస్టు 1 నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని ట్రంప్ తెలిపారు. బ్రెజిల్ స్వేచ్ఛా ఎన్నికలపై దాడులు చేస్తోందన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా లూలాను ఉద్దేశించి రాసిన లేఖలో బోల్సోనారోపై దేశం అనుసరిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు. ఆయనపై జరుగుతున్న విచారణ కూడా ఆపేయాలన్నారు. బ్రెజిల్ వాణిజ్య విధానాలపై యూఎస్ దర్యాప్తు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాగా, ఏకపక్షంగా టారిఫ్‌లను పెంచిన చర్యపై ఆర్థికచట్టాలకు అనుగుణంగా ఎదుర్కొంటామని లూలా ఎక్స్ వేదికగా స్పందించారు. కెనడా తర్వాత అమెరికాకు అతిపెద్ద ఉక్కు ఎగుమతిదారుగా ఉంది. 2024లో నాలుగు మిలియన్ టన్నుల లోహాన్ని రవాణా చేసింది.

### ట్రంప్ సన్‌బాత్ చేసేటప్పుడు డ్రోన్‌తో దాడి చేస్తాం: ఇరాన్ వార్నింగ్

మరోవైపు.. బోల్సోనారోకు మద్దతుగా బ్రెజిల్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. అందులో బోల్సోనారో, ఆయన కుటుంబసభ్యులు వాషింగ్టన్‌కు బలమైన భాగస్వాములని పేర్కొంది. వారిపై, ఆయన అనుచరులపై జరుగుతున్న రాజకీయ హింస సిగ్గు చేటని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అగౌరవపరచడమేనని విమర్శించింది. దీన్ని బ్రెజిల్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ ప్రకటనపై విచారణకు రావాలని యూఎస్ రాయబారిని ఆదేశించింది.

2020లో బ్రెజిల్‌లో జరిగిన ఎన్నికల్లో బోల్సోనారో ఓడిపోయారు. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ అధ్యక్షుడితో పాటు మరో 33 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై అక్కడి సుప్రీంకోర్టు ప్యానెల్‌లో విచారణ జరుగుతుంది. ఈ తిరుగుబాటు కుట్ర నిజమని తేలితే స్థానిక చట్టాల ప్రకారం శిక్ష పడే అవకాశం ఉంది.

# గచ్చిబౌలిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



ఈ-కబురు, శేరిలింగంపల్లి : గచ్చిబౌలిలోని ఇండియన్ ఇమ్యూజికల్స్ లిమిటెడ్ సంస్థలోని పోచమ్మ కుంటలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గురువారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో ఇండియన్ ఇమ్యునాజికల్స్ లిమిటెడ్ సంస్థలో ఉన్న పోచమ్మ కుంటలో నీటిపై ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం తేలియాడుతుండగా సెక్యూరిటీ ఇంచార్జి సురేష్ బాబు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న గచ్చిబౌలి పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు వయస్సు 40 సంవత్సరాలు ఉంటుందని, వంటిపై కేవలం జాకీ డ్రాయర్ మాత్రమే ధరించి ఉన్నాడని తెలిపారు. ఎడమచేతిపై డాడ్ కుడి చేతి పై ఆర్, ఎస్కే అనే పచ్చబొట్లు ఉన్నాయని పేర్కొన్నారు. రెండు మూడు రోజుల కిందట చనిపోయి ఉంటాడని, మృతదేహం కుళ్ళిపోయిందని పోలీసులు తెలిపారు. మృతుడు తమ ఉద్యోగి, సిబ్బంది కాదని ఇండియన్ ఇమ్యునాజికల్స్ యాజమాన్యం తెలిపినట్టు పేర్కొన్నారు. ఇండియన్ ఇమ్యూజికల్స్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గృహహింస కేసులో తల్లి పేరు తొలగించేందుకు రూ.25వేల లంచం

### ఏసీబీకి పట్టుబడ్డ గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ

ఈకబురు, శేరిలింగంపల్లి : ఏసీబీ అధికారులు ఎంతగా దాడులు చేస్తున్నా ప్రభుత్వ అధికారులు తమ అవినీతి పంతాను మార్చుకోవడం లేదు. ఉద్యోగంలో చేరిందే అక్రమార్జన కోసం అన్నట్లు వ్యవహరిస్తున్నారు కొందరు ప్రభుత్వ ఉద్యోగులు. తాజాగా లంచం తీసుకుంటూ గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎసిబి అధికారులకు పట్టుబడడం సంచాలనంగా మారింది. ఓ గృహహింస కేసులో తల్లి పేరు తొలగించేందుకు 25 వేలు లంచం తీసుకుంటుండగా ఎస్సైని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ గృహిణీ భర్తతో పాటు అత్తింటి వారిపై గచ్చిబౌలి మహిళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మహిళ పిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇరు పక్షాలను పిలిచి మాట్లాడారు. కాగా భర్త తో పాటు గృహహింస కేసులో ఉన్న అతని తల్లి పేరును తొలగించేందుకు ఎస్ఐ వేణు గోపాల్ 25 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. ఈ విషయమై సదరు వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గురువారం ఎస్ఐ 25వేల లంచం తీసుకుంటండగా ఏసీబీ హైదరాబాద్ రేంజ్ 'డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎస్ఐ నుంచి 25 వేలు స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించారు.



ఏసీబీ కి పట్టుబడిన ఎస్ఐ వేణుగోపాల్

# మీ బిడ్డల భవిత.. నా బాధ్యత




ఈకబురు,అనంతపురం:8వ తరగతి గదిలో సీఎం చంద్రబాబు పుస్తకం అందుకుని వనరుల సంరక్షణ, ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై విద్యార్థులకు పాఠాలు బోధించారు. సహజ వనరులను జాగ్రత్తగా వాడుకోకపోతే భవిష్యత్తు తరాలు దెబ్బ తింటాయంటూ ఓ కథ చెప్పారు. 'మోనాకు ఒక కల వచ్చింది. భూమిపై ఉన్న నీరంతా ఇంకిపోయాయి. తాగేందుకు నీరు లేదు. చెట్లన్నీ ఎండిపోయాయి. తినడానికి తిండిలేక చాలా ఇబ్బందులొచ్చాయి. తనకు వచ్చిన పీడకలను తల్లికి చెప్పింది. అప్పుడు వాళ్ల అమ్మ.. మనం తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే భూమిపై వనరులు నిజంగానే దెబ్బతింటాయని, వాటిని జాగ్రత్తగా వాడుకోవాలని చెప్పింది' అని చంద్రబాబు విద్యార్థులకు వివరించారు.

నేను ముఖ్యమంత్రిగా 12సార్లు డీఎస్సీ నిర్వహించి 1.66 లక్షల మందికి ఉద్యోగాలిచ్చా. గత ప్రభుత్వం ఒక్క టీచర్‌నూ నియమించలేదు. పైగా మరుగుదొడ్ల ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాలంటూ ఉపాధ్యాయులను నానా ఇబ్బందులు పెట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు పూర్తి చేశాం. ఆగస్టులోపు కొత్త ఉపాధ్యాయులను పాఠశాలలకు పంపే బాధ్యత నారా లోకేశ్ తీసుకుంటారు. 64,29,354 మంది పిల్లలకు సంబంధించి 40,25,743 మంది తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు జమ చేశాం.

పాఠశాలలు మన పిల్లలను తీర్చిదిద్దే దేవాలయాలని.. ఊరంతా గుడిని కాపాడుకున్నట్టే బడి బాగోగులు చూసుకోవాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. విద్యార్థులతోపాటు పాఠశాలలను బాగు చేసుకోవాలనే బాధ్యతను గుర్తు చేయడానికే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంతమందిని చదివించాలని, వారికి ఉత్తమ భవిష్యత్తు అందించే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం హామీ ఇచ్చారు. విద్యార్థుల విషయంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులూ బాధ్యత తీసుకోవాలన్నారు. 'మెగా పీటీఎం (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) 2.0'లో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా కొత్త చెరువులోని ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'నేను 1978 నుంచి రాజకీయాల్లో తీరిక లేకుండా ఉండటంతో ఏ రోజూ మా అబ్బాయితో పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్లలేదు. స్టాన్‌ఫర్డ్ వరకు లోకేశ్ చదువంతా నా భార్యే చూసుకుంది. విద్యార్థుల జీవితంలో తల్లి పాత్ర ఎంతో కీలకం. మగపిల్లల కంటే ఆడపిల్లలు ఎందులోనూ తక్కువ కాదు. తల్లిదండ్రులు ఇద్దర్నీ సమానంగా చూడాలనే ఉద్దేశంతోనే ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం ఇస్తున్నాం. ఐదు, పదేళ్లలో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతాం' అని చంద్రబాబు చెప్పారు. మా బడిలో సీట్లు లేవు అని బోర్డు పెట్టే పరిస్థితి తీసుకురావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

### 6 కి.మీ. నడిచివెళ్లి చదువుకున్నా

నా చిన్నప్పుడు 6 కిలోమీటర్లు నడిచి వెళ్లి చదువుకునేవాళ్లం. ఉదయాన్నే ఆరు గంటలకే బయలుదేరాలంటే మా అమ్మ వేకువన 4 గంటలకే లేచి భోజనం కట్టిచ్చేవారు. ఇప్పుడు ఆ సమస్య లేదు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేస్తే మళ్లీ తీసుకొచ్చాం. సన్నబియ్యంతో రుచికరమైన, ఆరోగ్యకరమైన భోజనం ఇస్తున్నాం. దీని నాణ్యతపై తల్లిదండ్రులు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలి.

### ప్రతిభను ప్రోత్సహిస్తాం

ప్రతిభా అవార్డులు ప్రవేశపెట్టి ఏడు, పది తరగతులతో పాటు ఇంటర్మీడియట్‌లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువులకు నగదు ప్రోత్సాహకాలిచ్చాం. వాటిని మళ్లీ తీసుకురావాలని విద్యాశాఖకు సూచిస్తున్నా. ప్రస్తుతం షైనింగ్ స్టార్స్ పేరుతో అవార్డులు ఇస్తున్నాం. పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పుస్తకాలు తీసుకొస్తున్నాం. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన విద్యాశాఖను అభినందిస్తున్నా. గత ప్రభుత్వంలో గంజాయిని వాణిజ్య పంటలా పెంచే పరిస్థితి తీసుకొచ్చారు. కళాశాలల్లో పిల్లలు డ్రగ్స్‌కు అలవాటుపడ్డారు. గంజాయి అమ్మేవారి ఆస్తిని స్వాధీనం చేసుకుని బాధితులకు ఖర్చు పెడతాం. భవిష్యత్తులో మారకపోతే సంక్షేమ పథకాలను నిలిపివేస్తాం.

### రాజకీయాలన్నీ గేటు బయటే.. లోకేశ్

'గత ప్రభుత్వం ఇచ్చిన యూనిఫాంలో నాణ్యత లేదు. పుస్తకాలు, బ్యాగులపైనా ముఖ్యమంత్రి ఫొటోలు ముద్రించి ఇచ్చారు. మేమొచ్చాక పాఠశాలల్లో ఎక్కడా రాజకీయ ప్రచారానికి తావు లేకుండా చేశాం. రాజకీయాలన్నీ గేటు బయటే ఉంటాయి' అని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. దేశంలో ఎప్పుడూ లేనివిధంగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామన్నారు. పిల్లలు ఎలా చదువుతున్నారు? మార్కులు ఎలా వచ్చాయని బాధ్యతగా తల్లిదండ్రులు ప్రశ్నించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు మేరకు విద్యాశాఖ తరఫున కోటి మొక్కలు నాటుతామన్నారు. ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో మొక్క నాటి సంరక్షించేలా గ్రీన్ పాస్‌పోర్టు ఇస్తున్నామన్నారు. కొందరు విద్యార్థులు మార్కులు తక్కువ వచ్చాయనే కారణంతో ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఓటమి ఎదురైనప్పుడు కుంగిపోకుండా పట్టుదలతో విజయం వైపు పయనించాలన్నారు. డిసెంబరులో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో సీఎం పిల్లలకు పెట్టే భోజనమే తిన్నారని.. ఆరోజే ఆయన భోజనం బాగోలేదని గుర్తించారన్నారు. ఆ వెంటనే పిల్లలకు సన్నబియ్యంతో భోజనం అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒక క్లాసుకు ఒక టీచర్ ఉన్న పాఠశాలలు 1,200 ఉండేవని..కూటమి ప్రభుత్వంలో ఆ సంఖ్యను 9,600కు పెంచామన్నారు. 'లీప్' యాప్ ద్వారా పిల్లలు పాఠశాలకు వచ్చారా.. లేదా? ఎన్ని మార్కులొచ్చాయని తెలుసుకోవడంతో పాటు మధ్యాహ్న భోజనం, ఇతర కార్యక్రమాలపై తల్లిదండ్రులు అభిప్రాయాన్ని తెలియజేయవచ్చన్నారు. ఇంటర్మీడియట్‌లోనూ ఉచితంగా పుస్తకాలు అందిస్తున్నట్లు వివరించారు.

### 2.28 కోట్ల మందితో మహాయజ్ఞంలా..

'రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని 3,32,770 మంది ఉపాధ్యాయులు, 74,96,282 మంది విద్యార్థులు, 1,49,92,456 మంది తల్లిదండ్రులతో కలిపి 2.28 కోట్ల మందితో మెగా పీటీఎం నిర్వహించాం. పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులిస్తున్నాం. మొక్కల సంరక్షణ బాధ్యత వారికి తెలియాలనే గ్రీన్ పాస్‌పోర్టు కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. నాణ్యమైన, ఆకర్షణీయమైన యూనిఫాం, షూ, బ్యాగులు, పాఠ్యపుస్తకాలు అందించాం. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో ఇచ్చే మిత్ర కిట్ల కోసం ఒక్కోదానికి రూ.2,275 చొప్పున రూ.953 కోట్లు ఖర్చుపెట్టాం. పాఠశాలలు పునఃప్రారంభం కాగానే పుస్తకాలు అందించాం' అని సీఎం వెల్లడించారు.

### ప్రణాళికాబద్ధంగా పీటీఎం

కొత్తచెరువు జడ్పీహెచ్ఎస్‌లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. వేదికపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మంత్రి లోకేశ్, అధికారులు, విద్యార్థులు

ఈనాడు, అనంతపురం: శ్రీసత్యసాయి జిల్లా కొత్త చెరువులో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న తల్లిదండ్రులు, టీచర్ల ఆత్మీయ సమావేశాన్ని హడావుడి లేకుండా, ప్రశాంత వాతావరణంలో ప్రణాళికాబద్ధంగా నిర్వహించారు. వేదికను అందరికీ అందుబాటులో దగ్గరగా వేశారు. వేదికపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, దాతలు, పూర్వ విద్యార్థులు, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ తదితరులు ఆసీనులయ్యారు. సీఎం చంద్రబాబు గురువారం ఉదయం 9.30 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి వచ్చి.. నేరుగా కొత్తచెరువు చేరుకున్నారు. జడ్పీ బాలుర హైస్కూల్‌లో పర్వీన్, షబ్బీర్ దంపతులతో మాట్లాడారు. వారి పిల్లల చదువు గురించి ఉపాధ్యాయుడు గోపాలరెడ్డితో కలిసి సమీక్షించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి, ప్రోగ్రెస్ కార్డులు అందించారు. భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థి సూర్యతేజ చెప్పిన పద్యాన్ని ముఖ్యమంత్రి ఆసక్తిగా విని అభినందించారు.



# ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్.. రూ.200 లోపే అన్‌లిమిటెడ్..




**దేశంలో ప్రముఖ ప్రైవేట్ టెలికం ఆపరేటర్ ఎయిర్‌టెల్ కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇది వినియోగదారులకు అపరిమిత వాయిస్ కాలింగ్‌తోపాటు మరికొన్ని అదనపు ప్రయోజనాలను అందిస్తుంది. లాంచ్‌ను అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఈ ప్లాన్ ఇప్పటికే ఎయిర్టెల్ వెబ్‌సైట్ యాప్ ద్వారా రీఛార్జ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంది.**

రూ .200 లోపు బేసిక్, షార్ట్ టర్మ్ వాలిడిటీ ప్లాన్ కోసం చూస్తున్న వినియోగదారులను, ముఖ్యంగా ఖరీదైన డేటా ప్యాక్‌లు కాకుండా మొబైల్ నంబర్‌ను యాక్టివ్‌గా ఉంటే చాలనుకునే యూజర్లను లక్ష్యంగా చేసుకుని ఈ ప్లాన్‌ను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. రూ.189 విలువైన ఈ ప్లాన్‌లో ఏయే ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.

**రూ.189 ప్లాన్ బెనిఫిట్స్**

ఎయిర్‌టెల్ రూ.189 ప్లాన్ వాలిడిటీ 21 రోజులు. ఈ వ్యవధిలో వినియోగదారులు అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు. ప్లాన్ మొత్తానికి 1 జీబీ మొబైల్ డేటా లభిస్తుంది. అలాగే మొత్తం 300 ఎస్ఎంఎస్‌లు ఉచితంగా పంపుకోవచ్చు.ఈ ప్లాన్ భారీ డేటా వినియోగదారులు లేదా స్ట్రీమింగ్ ఆస్వాదించేవారి కోసం రూపొందింది కాదు. ఎక్కువగా కాలింగ్, అప్పుడప్పుడు ఎస్ఎంఎస్‌లు చేసుకునేవారికి ఇది అనువుగా ఉంటుంది.

ఇదే ధర విభాగంలో రిలయన్స్ జియో వంటి ప్రత్యర్థి ఆపరేటర్లలోనూ రీఛార్జ్ ప్లాన్లు ఉన్నాయి. రూ .200 కంటే తక్కువ రీఛార్జ్ చేయాలనుకునేవారికి, ఎయిర్‌టెల్ ఇప్పుడు రెండు ప్రధాన ఎంపికలను అందిస్తుంది. అవి కొత్తగా ప్రారంభించిన రూ .189 ప్లాన్, అలాగే ఇప్పటికే ఉన్న రూ .199 ప్లాన్. ఇది 28 రోజుల వాలిడిటీతో వస్తుంది. ఏదేమైనా రూ .199 ప్లాన్ కొంచెం ఎక్కువ వ్యవధితో ఇలాంటి ప్రయోజనాలను అందిస్తుంది. అదనంగా మరో రూ .10 ఖర్చు చేయడానికి ఇష్టపడే వినియోగదారులకు ఇది మంచి డీల్.*



# మస్క్ కంపెనీకి భారత్‌లో అనుమతులు

**ఇంకా స్పెక్ట్రమ్, గ్రౌండ్ స్టేషన్లు పెండింగ్**



ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించడానికి అన్ని అడ్డంకులను అధిగమించింది. భారతదేశ అంతరిక్ష నియంత్రణ సంస్థ ఇన్‌స్పేస్ (ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్) ఈ సంస్థకు అనుమతులు ఇచ్చింది. దాంతో దేశంలో స్టార్‌లింక్ ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవలను అందించేందుకు అడ్డంకులు తొలగినట్లయింది.

2022 నుంచి భారతదేశంలో స్టార్‌లింక్ తన సర్వీసులు ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. గత నెలలో టెలికమ్యూనికేషన్స్ విభాగం (డాట్) నుంచి గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్ బై శాటిలైట్ (జీఎంపీసీఎస్) లైసెన్స్ కూడా పొందింది. ఇప్పుడు, ఇన్‌స్పేస్ ఆమోదంతో స్టార్‌లింక్ భారత్‌లోని కంపెనీ ప్రణాళికలకు లైన్ క్లియర్ అయింది.

ఐఎన్‌స్పేస్ స్టార్‌లింక్ తన జెన్ 1 ఉపగ్రహ సమూహాన్ని భారతదేశంపై నిలిపేందుకు అనుమతిస్తుంది. ఈ అనుమతులు జులై 7, 2030 వరకు చెల్లుబాటు అవుతాయని కొన్ని సంస్థలు తెలిపాయి. ఈ ఆమోదంలో భాగంగా INSPACe యూజర్లు ఉపయోచించేందుకు నిర్దిష్ట ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లను కూడా ఖరారు చేస్తుంది. గేట్ వే బీమ్‌ల కోసం స్టార్‌లింక్ 27.5-29.1 గిగాహెర్ట్జ్, 29.5-30 గిగాహెర్ట్జ్ అప్‌లింక్ బ్యాండ్‌లను, 17.8-18.6 గిగాహెర్ట్జ్, 18.8-19.3 గిగాహెర్ట్జ్ డౌన్‌లింక్ బ్యాండ్‌లను ఉపయోగించే అవకాశం ఉందని సమాచారం.సరళంగా చెప్పాలంటే స్టార్‌లింక్ దాని వినియోగదారులు, గ్రౌండ్ స్టేషన్ల నుంచి భారతదేశం అంతటా ఇంటర్నెట్ డేటాను పంపించేందుకు నిర్దిష్ట ఉపగ్రహ సంకేతాలను ఉపయోగించేలా అధికారిక అనుమతులు పొందింది.

**గేట్‌వే స్టేషన్లు నిర్మాణం..**

ఇదిలాఉండగా, ఈ ఆమోదం పొందడం వల్ల స్టార్‌లింక్ వెంటనే భారత్‌లో సర్వీసులు ప్రారంభిస్తుందని కాదు. సంస్థ ఇంకా భారత ప్రభుత్వం నుంచి స్పెక్ట్రమ్‌ను పొందాల్సి ఉంటుంది. గ్రౌండ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం, భద్రతా అవసరాలను తీర్చడానికి పరీక్షలను పూర్తి చేయాల్సి ఉంది. కాబట్టి దేశవ్యాప్తంగా కనీసం మూడు గేట్‌వే స్టేషన్లను నిర్మించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ వ్యవస్థ పూర్తయితే స్టార్‌లింక్ కూడా త్వరలో ట్రయల్స్ ప్రారంభించే అవకాశం ఉంది. కంపెనీ భారతదేశ సాంకేతిక, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందని నిరూపించడానికి టెలికమ్యూనికేషన్స్ విభాగం ట్రయల్ స్పెక్ట్రమ్‌ను మంజూరు చేయబోతున్నట్లు సమాచారం.

# TCS లాభం రూ.12,760 కోట్లు.. ఒక్కో షేరుపై రూ.11 డివిడెండ్

**ముంబయి:** టాటా గ్రూప్‌నకు చెందిన ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ జూన్ త్రైమాసికానికి రూ.12,760 కోట్ల నికర లాభాన్ని కంపెనీ నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 6 శాతం వృద్ధి నమోదైంది. గతేడాది తొలి త్రైమాసికంలో కంపెనీ రూ.12040 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.

సమీక్షా త్రైమాసికంలో టీసీఎస్ ఆదాయంలో 1.3 శాతం వృద్ధి నమోదైంది. గతేడాదితో ఇదే త్రైమాసికంతో పోలిస్తే ఆదాయం రూ.62,613 కోట్ల నుంచి రూ.63,437 కోట్లకు పెరిగింది. ఆపరేటింగ్ ప్రాఫిట్ మార్జిన్ 0.30 శాతం పెరిగి 24.5 శాతానికి చేరినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. అంతర్జాతీయ స్థూల ఆర్థిక పరిస్థితులు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో అనిశ్చితుల కారణంగా డిమాండ్ తగ్గిందని కంపెనీ సీఈఓ కె కృతి వాసన్ పేర్కొన్నారు.

**ఒక్కోషేరుకు రూ.11 డివిడెండ్**

త్రైమాసిక ఫలితాల సందర్భంగా కంపెనీ ఒక్కో షేరుకు రూ.11 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది. దీనికి జులై 16వ తేదీని రికార్డు డేట్‌గా నిర్ణయించింది. ఆగస్టు 4న చెల్లింపులు చేయనున్నారు.

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాదిలో నియామకాలు 6071కు పెరిగినట్లు కంపెనీ తెలిపింది. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 613,069కు చేరింది. కంపెనీ నుంచి వలసల రేటు 13.8 శాతంగా ఉంది.

ఫలితాల నేపథ్యంలో గురువారం కంపెనీ షేర్లు బీఎస్ఈలో రూ.3,382.30 వద్ద ఫ్లాట్‌గా ముగిశాయి.




# సెకండాఫ్‌లో ఐపీఓల సందడి.. రూ.లక్షన్నర కోట్లు టార్గెట్!

ప్రైమరీ మార్కెట్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు ఐపీఓల సందడి పెద్దగా లేదనే చెప్పాలి. మార్కెట్ ఒడుదొడుకుల కారణంగా ఈ క్యాలెండర్ సంవత్సరంలో తొలి అర్ధభాగంలో పరిమిత సంఖ్యలోనే కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వచ్చాయి. అందులోనూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు చెందిన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ రూ.12,500 కోట్ల ఐపీఓ మినహా చెప్పుకోదగ్గవి ఏవీ మార్కెట్లోకి రాలేదు. ఈ ఏడాది ద్వితీయార్థంలో మాత్రం పెద్ద పెద్ద కంపెనీలు ఎంట్రీ ఇవ్వనున్నాయి. మొత్తంగా 50కి పైగా కంపెనీలు సుమారు రూ.1.50 లక్షల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనున్నాయని జెఫ్రీస్ ఫైనాన్షియల్ గ్రూప్ అంచనా వేస్తోంది.

శాంసంగ్ జడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జడ్ ఫ్లిప్ 7 వచ్చేశాయ్‌సెకండాఫ్‌లో రానున్న ఐపీఓల జాబితాలో టాటా క్యాపిటల్ లిమిటెడ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా, మీషో, గ్రో ఇన్వెస్ట్‌మెంట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. ఈ ఏడాది తొలి అర్ధభాగంలో కేవలం 24 ఐపీఓలు మాత్రమే ఐపీఓకు వచ్చాయి. అంతకుముందు ఏడాది ఇదే సమయంలో 91 సంస్థలు పబ్లిక్ ఇష్యూకు రావడం గమనార్హం. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల తగ్గింపు వంటివి మార్కెట్‌లో కొత్త ఉత్సాహానికి కారణమని జెఫ్రీస్ పేర్కొంది.

**టాప్ ఐపీఓలు ఇవే..**

టాటా గ్రూప్‌నకు చెందిన టాటా క్యాపిటల్ ఈ ఏడాది చివరికి ఐపీఓకు రావొచ్చు. మార్కెట్ నుంచి దాదాపు రూ.17,200 కోట్లు సమీకరించనుందని అంచనా.

దక్షిణ కొరియాకు చెంది ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా కూడా రూ.15 వేల కోట్లు సమీకరించేందుకు పబ్లిక్ ఇష్యూకు రానుంది. ప్రమోటర్లు తమ వాటాలను విక్రయించనున్నారు.

కళ్లజోళ్ల తయారీ సంస్థ లెన్స్‌కార్ట్ కూడా సుమారు రూ.8,600 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది.

ఇవికాకుండా హీరో ఫిన్‌కార్ప్ రూ.3,408 కోట్లు, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ రూ.4వేల కోట్లు, ఎన్ఎస్‌డీఎల్ రూ.3,421 కోట్లు సమీకరించేందుకు ఐపీఓకు వచ్చేందుకు సన్నద్ధమవుతున్నాయి.

# 100 ఏళ్లయినా ఏఐ ఈ పని చేయలేదు: బిల్‌గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు






కృత్రిమ మేధ తో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతూనే ఉంది. అయితే, వాటివల్ల కొత్త ఉపాధి అవకాశాలు లేకపోలేదనేది నిపుణుల మాట. ఈ అంశంపై తాజాగా మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లయినా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదని అన్నారు. ఇక, కోడింగ్‌కు కూడా మానవ మేధ అవసరమని అభిప్రాయపడ్డారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"ప్రోగ్రామింగ్ రంగంలో ఏఐ మనకు అసిస్టెంట్‌గా వ్యవహరిస్తుంది. డీబగ్గింగ్ లాంటి బోరింగ్ అంశాల్లో సాయం చేస్తుంది. అంతేగానీ, పూర్తిగా ప్రత్యామ్నాయంగా మారదు. ప్రోగ్రామింగ్‌లో అత్యంత సవాల్‌తో కూడుకున్నది ఏంటంటే.. క్లిష్టమైన సమస్యను సృజనాత్మకంగా పరిష్కరించడం. దాన్ని మెషిన్స్ చేయలేవు. ప్రోగ్రామింగ్‌కు జడ్జిమెంట్, ఊహాత్మక ఆలోచనా ధోరణి, పరిస్థితులకు అనుకూలంగా సర్దుబాటు అవసరం. ఈ లక్షణాలు ఏఐలో లోపించాయి" అని బిల్‌గేట్స్ అన్నారు.

ఇక, కోడింగ్ రాయడమంటే కేవలం టైపింగ్ చేయడం కాదు.. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. మానవ మేధకు ఉండే సృజనాత్మకతకు ఏ అల్గారిథమ్ సరిపోదు అని అభిప్రాయపడ్డారు. గతంలోనూ బిల్‌గేట్స్ దీనిపై మాట్లాడిన సంగతి తెలిసిందే. కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత, పరిస్థితులకు తగ్గట్టుగా సామర్థ్యాన్ని మెరుగుపర్చుకొనే లక్షణాన్ని ఏఐ ఇంకా సొంతం చేసుకోలేకపోవడమే ఇందుకు కారణమని నాడు చెప్పారు.

2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసే అవకాశం ఉందని ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనా వేసింది. అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టి జరగొచ్చని ఆశాభావం వ్యక్తంచేసింది. దీనిపైనా గేట్స్ స్పందిస్తూ.. ఏఐ వల్ల పొంచి ఉన్న ముప్పు గురించి తానూ ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. అయితే, కృత్రిమ మేధను తెలివిగా వినియోగించుకుంటే.. మన ఉత్పాదకత పెరగడంతో పాటు మరింత ఎక్కువ ఖాళీ సమయం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.



# రూ.5.6 లక్షల కోట్ల కంపెనీకి కొత్త సీఈవో.. ఎవరీ ప్రియా నాయర్?

హిందుస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ కొత్త మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ప్రియా నాయర్ నియమితులయ్యారు. ఆగస్టు 1 నుండి బాధ్యతలు స్వీకరించనున్నట్లు హెచ్‌యూఎల్ ప్రకటించింది. ఐదేళ్ల కాలానికి ఆమె నియామకానికి కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.

ప్రస్తుతం యూనిలీవర్ లో బ్యూటీ అండ్ వెల్ బీయింగ్ విభాగానికి బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్ సేవలందిస్తున్న నాయర్ ప్రపంచ మార్కెట్లలో 13 బిలియన్ యూరోల పోర్ట్ ఫోలియోను పర్యవేక్షిస్తున్నారు. జూలై 31న పదవి నుండి వైదొలగనున్న రోహిత్ జావా స్థానంలో ఆమె బాధ్యతలు స్వీకరిస్తారు. 2023లో హెచ్‌యూఎల్ ఎండీ, సీఈఓగా బాధ్యతలు చేపట్టిన జావా.. యూనిలీవర్‌లో 37 ఏళ్ల విశిష్ట కెరీర్‌ను ముగించి బోర్డుతో పరస్పర ఒప్పందం తర్వాత వైదొలగుతున్నారు.

**ఎన్నో బ్రాండ్లు..**

దాదాపు 30 సంవత్సరాల అనుభవం ఉన్న ప్రియా నాయర్ హెచ్‌యూఎల్ లో అనేక ప్రముఖ పదవులను నిర్వహించారు. వీటిలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫర్ హోమ్ కేర్ అలాగే బ్యూటీ & పర్సనల్ కేర్ కూడా ఉన్నాయి. అక్కడ ఆమె డవ్, రిన్, కంఫర్ట్ వంటి ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ల వృద్ధికి నాయకత్వం వహించారు. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ అండ్ బ్రాండ్ పరివర్తన వ్యూహాలను నడిపిస్తూ, బ్యూటీ & వెల్‌బీయింగ్ విభాగానికి గ్లోబల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా కూడా పనిచేశారు.ఇక నాయర్ విద్యార్హతల విషయానికి వస్తే.. సిడెన్హామ్ కాలేజీ నుంచి కామర్స్ డిగ్రీ పూర్తి చేసిన ఆమె పుణెలోని సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కూడా పూర్తి చేశారు. హిందూస్తాన్ యూనిలీవర్ కంపెనీ ప్రస్తుత మార్కెట్ వ్యాల్యుయేషన్ రూ.5.6 లక్షల కోట్లుగా ఉంది.హెచ్‌యూఎల్ గ్లోబల్ సీఎంఓగా నాయర్ సాధించిన విజయాలను ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీ పేర్కొంది. ఆమె సోషల్‌ఫస్ట్ మార్కెటింగ్ విధానాలను రూపొందించిందని, ప్రభావశీలఆధారిత ఆవిష్కరణలను విస్తరించిందని చెప్పుకొచ్చింది. యువ, డిజిటల్ అవగాహన ఉన్న వినియోగదారులను ఆకర్షించడానికి యూనిలీవర్ బ్యూటీ బ్రాండ్లను పునర్నిర్మించే లక్ష్యంతో గ్లోబల్ ప్రచారాలను ప్రారంభించిందని పేర్కొంది.

# విడాకుల వార్తలపై స్పందించిన నయనతార.. ఫొటోతో సమాధానం



నయనతార దంపతులు విడిపోనున్నారంటూ కోలీవుడ్‌లో ఇటీవల ప్రచారం జరిగింది. విడాకులు తీసుకోబోతున్నారన్న కోణంలో పలు వెబ్‌సైట్లు కథనాలు ప్రచురించాయి. వాటిపై నయనతార తాజాగా స్పందించారు. తన భర్త విఘ్నేశ్ శివన్ తో కలిసి దిగిన ఫొటో షేర్ చేస్తూ.. "మాపై వచ్చే సిల్లీ న్యూస్ చూసినప్పుడు మా రియాక్షన్ ఇదే" అంటూ ఆ అసత్య ప్రచారాన్ని ఖండించారు.

వైవాహిక బంధం గురించి నయనతార కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్టు వదంతులకు దారితీసింది. 'తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకోవడం పొరపాటు. నీ భర్త తప్పులకు నువ్వు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు..' అంటూ పోస్టు పెట్టిన ఆమె కొన్ని గంటల వ్యవధిలోనే దాన్ని డిలీట్ చేశారు. ఆ లోగా స్క్రీన్‌షాట్స్ వైరల్ కావడం గమనార్హం. దీంతో, నయనతార- విఘ్నేశ్ విడాకుల రూమర్స్ వచ్చాయి. సినిమాల విషయానికొస్తే.. చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న 'మెగా 157' (వర్కింగ్ టైటిల్), యశ్ 'టాక్సిక్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు నయనతార. ప్రదీప్ రంగనాథన్ హీరోగా 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' తెరకెక్కిస్తున్నారు విఘ్నేశ్.

# OTTలో హారర్ మూవీ..స్ట్రీమింగ్ ఎప్పుడు? ఎక్కడంటే?




హారర్ సినిమా 'ద భూతిని' ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయింది. సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో మౌనీ రాయ్, సన్నీ సింగ్, పాలక్ తివారి కీలక పాత్రలు పోషించారు. సిద్ధాంత్ కుమార్ సచ్‌దేవ్ దర్శకత్వం వహించాడు. సంజయ్ దత్‌తో పాటు దీపక్ ముకుత్ నిర్మించారు.

**నెలన్నర తర్వాతే ఓటీటీలో రిలీజ్**

మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మెప్పించలేకపోయింది. తాజాగా జీ5 ద భూతిని ఓటీటీ రిలీజ్ డేట్ ప్రకటించింది. జూలై 18న జీ5లో అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఓ వీడియో క్లిప్ ఎక్స్ (ట్విటర్) ఖాతాలో షేర్ చేసింది. సినిమా బాలేదంటే నెల తిరిగేలోపే ఓటీటీలో రిలీజ్ చేస్తారు. కానీ ఈ చిత్రాన్ని మాత్రం నెలన్నర గ్యాప్ తర్వాతే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులోకి తెస్తున్నారు.

**సినిమాలు**

సంజయ్ దత్ విషయానికి వస్తే.. బాలీవుడ్‌లో హీరోగా, విలన్‌గా అనేక సినిమాలు చేశాడు. డబుల్ ఇస్మార్ట్ చిత్రంతో తెలుగులోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం అఖండ 2 మూవీ చేస్తున్నాడు. ఈయన కీలక పాత్రలో నటించిన ది రాజా సాబ్ డిసెంబర్ 5న విడుదల కానుంది. ఈయన హిందీలో యాక్ట్ చేసిన ధురంధర్ మూవీ కూడా అదే రోజు (డిసెంబర్ 5నే) రిలీజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో తన రెండు సినిమాలు ఒకేరోజు విడుదల కాకూడదని కోరుకుంటున్నాడు సంజయ్.

# కెనడాలో దారుణం.. కమెడియన్ కపిల్‌శర్మ కేఫ్‌పై కాల్పులు..!



బాలీవుడ్ స్టార్ కమెడియన్ కపిల్ శర్మ కేఫ్‌పై కాల్పులు జరిపారు. కెనడాలోని ఆయన కేఫ్‌పై గుర్తు తెలియని వ్యక్తి గన్‌తో కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. అయితే ఈ కేఫ్‌ను కపిల్ శర్మ ఇటీవలే ప్రారంభించినట్లు తెలుస్తోంది. కారులో వచ్చిన గుర్తు తెలియిని వ్యక్తి కాల్పులు జరపినట్లు సమాచారం. అయితే ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని తెలుస్తోంది. స్థానికంగా ఈ ఘటన కలకలం సృష్టించింది. కపిల్ శర్మను లక్ష్యంగా చేసుకుని దాడి జరిగిందా? కేఫ్ టార్గెట్‌గా చేశారా? అన్న వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

కాల్పులకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను రితేష్ లఖి అనే జర్నలిస్ట్ ట్విటర్ వేదికగా షేర్ చేశారు. కాగా.. కపిల్ శర్మ ఇటీవల కెనడాలోని సర్రేలో మూడు రోజుల క్రితమే కాప్స్ అనే పేరుతో కేఫ్‌ను ప్రారంభించారు. ఈ కాల్పుల ఘటనపై ఘటనపై నెటిజన్లు రియాక్ట్ అవుతున్నారు. ఈ సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందని చాలా మంది నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# మళ్లీ ఈవెంట్ చేస్తానో, లేదో తెలీదు.. ఇండస్ట్రీలో సిండికేట్ ఎదిగింది!



ఉదయభాను .. ఒకప్పుడు తెలుగులో టాప్ యాంకర్. ఏ షో చూసినా ఆమె గొంతే వినిపించేది. ఏ ఈవెంట్‌కు వెళ్లినా ఆవిడ హడావుడే కనిపించేది. బుల్లితెరపై సెటిలవ్వడానికి ముందు సినిమాలు కూడా చేసింది. అప్పట్లో టాలీవుడ్‌లో తోపు యాంకర్‌గా వెలుగొందిన ఉదయభాను తర్వాత సడన్‌గా తెరపై కనుమరుగైపోయింది.

**తొక్కేశారంటూ భావోద్వేగం**

గతేడాది ఓ సభలో తన కెరీర్‌ను తొక్కేశారని ఎమోషనలైంది. టీవీలో కనిపించి ఐదు సంవత్సరాలైందని పేర్కొంది. అయినా అలుపెరగని ప్రయత్నాలు చేయడం వల్లే ఇంకా నిలబడ్డానంది. ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మనసులో నుంచి తనను తుడిపేయలేరని చెప్పకొచ్చింది. తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలే చేసింది ఉదయభాను. సుహాస్ హీరోగా నటించిన ఓ భామ అయ్యో రామ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఉదయభాను వ్యాఖ్యాతగా వ్యవహరించింది.

**టీవీ ఇండస్ట్రీలో సిండికేట్**

ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన దర్శకుడు విజయ్ కనకమేడల.. యాంకర్‌ను చూసి సర్‌ప్రైజ్ అయ్యాడు. అదే విషయం మైక్ అందుకుని మాట్లాడుతూ.. చాలారోజుల తర్వాత ఉదయభాను మళ్లీ ఈవెంట్స్ చేస్తున్నారు. థాంక్యూ అన్నాడు. వెంటనే ఉదయభాను కలగజేసుకుంటూ.. ఇదొక్కటే చేశానండి. మళ్లీ చేస్తానన్న గ్యారెంటీ లేదు. రేపే ఈవెంట్ ఉంది, చేయాలనుకుంటాం. కానీ, ఆరోజు వచ్చాక ఈవెంట్ మన చేతిలో ఉండదు. అంత పెద్ద సిండికేట్ ఎదిగింది.

**ఉన్నదున్నట్లు చెప్తా..**

నా మనసులో ఉన్న నిజమే చెప్పాను. సుహాస్ మా బంగారం కాబట్టి చేయగలిగాను అని పేర్కొంది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఉదయభానుకు యాంకరింగ్ చేయాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ తనకు ఈవెంట్లు ఇవ్వడం లేదా? తనవరకు అవకాశాలను వెళ్లనివ్వడం లేదా? అని నెటిజన్లు రకరకాలుగా చర్చిస్తున్నారు. సిండికేట్ అన్న పెద్ద పదం వాడిందంటే తనను కావాలనే టీవీ ఇండస్ట్రీ నుంచి సైడ్ చేశారని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# లగ్జరీ ఈవీ కారు కొన్న రణ్‌వీర్ సింగ్.. ఎన్ని కోట్లంటే?



బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ ప్రస్తుతం బిగ్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ధురంధర్ అనే యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తున్నారు. ఈ సినిమాకు ఆదిత్య ధార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే జూలై 6న రణ్‌వీర్ సింగ్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ లుక్ వీడియోను విడుదల చేయగా ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ యాక్షన్ చిత్రం డిసెంబర్ 5, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఇందులో ఆర్ మాధవన్, అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీలో రణ్‌వీర్ సరసన సారా అర్జున్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా తర్వాత ఫర్హాన్ అక్తర్ దర్శకత్వం వహిస్తోన్న డాన్ -3లో నటించనున్నారు.

ఇక సినిమాల సంగతి పక్కనపెడితే తాజాగా మన స్టార్ హీరో ఖరీదైన కారును కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. సినీ తారలు ఇలాంటి లగ్జరీ కార్లు కొనడం సాధారణమే అయినప్పటికీ దీని విలువ దాదాపు రూ.4.57 కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. సరికొత్త హై ఎండ్ ఈవీని రణ్‌వీర్ సింగ్ తన గ్యారేజీకి మరో కారును తీసుకొచ్చారు. ఈ విలాసవంతమైన కారును తన పుట్టిన రోజు కానుకగా జూలై 6న కొన్నట్లు టాక్ వినిపిస్తోంది. కొత్తకారులో తన సతీమణి దీపికా పదుకొణెతో కలిసి ముంబయి వీధుల్లో చక్కర్లు కొట్టారు.




# ఓటీటీలో 'మోతేవరి లవ్‌స్టోరీ'..

## టైటిల్ కొత్తగా ఉందన్న ఆనంద్ దేవరకొండ

అనిల్ జీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రల్లో నటించిన తాజా వెబ్ సిరీస్ 'మోతేవరి లవ్‌స్టోరీ'. ఈ సిరీస్‌ను శివ కృష్ణ బుర్రా రూపొందించారు. ఏడు ఎపిసోడ్స్‌గా తెరకెక్కిన ఈ విలేజ్ కామెడీ, లవ్ సిరీస్ ఆగస్ట్ 8 నుంచి ప్రముఖ ఓటీటీ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిన పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. నటుడు ఆనంద్ దేవరకొండ ఈ కార్యక్రమానికి హాజరై పోస్టర్, టైటిల్‌ను అధికారికంగా ఆవిష్కరించారు.

లంబాడిపల్లి అనే గ్రామంలోని ఇద్దరు సోదరులు, స్వర్గస్తులైన తండ్రి ఓ మహిళకు రాసిచ్చిన ఐదు ఎకరాల భూమి, రహస్యంగా ప్రేమించుకుంటున్న సత్తయ్య కుమార్తె అనిత (వర్షిణి రెడ్డి జున్నుతుల), అనుమవ్వ మనవడు పార్శి (అనిల్ జీలా) జంట, ఈ భూ వివాదం, కుటుంబ గర్వం, వారసత్వం మధ్య సాగే ఈ సిరీస్ ఆద్యంతం అందరినీ అలరించేలా ఉంటుంది. ఈ ప్రేమకు వచ్చిన అడ్డంకులు ఏంటి? అన్నది ఆసక్తికరంగా ఉంటుంది. ఇక ఈ టైటిల్, పోస్టర్ రిలీజ్ అనంతరం..

ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ .. 'నాకు చిన్న సినిమా, పెద్ద సినిమా.. చిన్న సిరీస్, పెద్ద సిరీస్ అని అనడం నాకు నచ్చదు. 'మోతెవరి లవ్ స్టోరీ' అనే టైటిల్, పోస్టర్ చాలా కొత్తగా ఉంది. నాకు ఇలా ఈవెంట్లకు రావడం కాస్త భయం. కానీ అనిల్ పిలిచిన వెంటనే రావాలని అనిపించింది. నేను యూఎస్‌లో ఉన్నప్పుడు ఎక్కువగా అక్కడి వారు మై విలేజ్ షో కంటెంట్‌ను చూసేవాళ్లు. నేను కూడా ఫాలో అయ్యేవాడ్ని. మధుర శ్రీధర్ గారు నా దొరసాని సినిమాను నిర్మించి నాకు గొప్ప అవకాశం ఇచ్చారు. ఆ మూవీకి మై విలేజ్ షో కంటెంట్ చూసే డైలాగ్స్, యాసను నేర్చుకున్నాను. నా జర్నీలో మై విలేజ్ షో టీం పాత్ర చాలా ఉంది. ఈ సిరీస్ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ పెద్ద సక్సెస్ రావాలి. ఈ సిరీస్‌కు సీక్వెల్స్ వస్తూనే ఉండాలి. సక్సెస్ అవుతూనే ఉండాలి' అని అన్నారు.

అనిల్ జీలా మాట్లాడుతూ ..'మా 'మై విలేజ్ షో' టీం నుంచి మొదటి సారిగా ఇలా సిరీస్ చేశాం. మధుర శ్రీధర్ గారు మొదటి సిట్టింగ్‌కే కథను ఓకే చేశారు. జీ5 టీం వల్లే ఈ సిరీస్ ఇంత బాగా వచ్చింది. మేం ఇప్పటి వరకు ఎన్నో సార్లు చూశాం. ఆద్యంతం నవ్వుకుంటూనే ఉన్నాం. నన్ను విజయ్ దేవరకొండ అన్ననే సినిమాల్లోకి తీసుకు వచ్చారు. ఇప్పుడు నా కోసం వచ్చిన ఆనంద్ అన్నకి థాంక్స్. మా సిరీస్ ఆగస్ట్ 8న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.



## ఒకే ఓవర్‌లో నితీశ్ రెండు వికెట్లు..

**లార్డ్స్ :** అండర్సన్, తెందూల్కర్ ట్రోఫీలో భాగంగా ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానం వేదికగా ఇంగ్లాండ్, భారత్ మధ్య మూడో టెస్టు ప్రారంభమైంది. ఇంగ్లాండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి రోజు ఆటలో భోజన విరామ సమయానికి ఆతిథ్య జట్టు.. రెండు వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. ఓలీ పోప్ (12*; 34 బంతుల్లో), జో రూట్ (24*; 34 బంతుల్లో 3 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. మొదటి గంటలో ఇంగ్లాండ్ ఓపెనర్లు జాక్ క్రాలీ (18; 43 బంతుల్లో 4 ఫోర్లు), బెన్ డకెట్ (23; 40 బంతుల్లో 3 ఫోర్లు) నిలకడగా ఆడారు. బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్ త్రయం వికెట్ కోసం ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదు. దీంతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. పేస్ ఆల్‌రౌండర్, తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి బంతినిచ్చి సఫలమయ్యాడు. నితీశ్ తన తొలి ఓవర్‌లోనే బెన్ డకెట్, జాక్ క్రాలీని పెవిలియన్‌కు పంపి ఇంగ్లాండ్‌కు డబుల్ షాకిచ్చాడు. ఓపెనర్లు పంత్‌కే క్యాచ్ ఇచ్చారు.



## కరుణ్ నాయర్ 'నెంబర్ 3' ప్లేయర్ కాదు: మాజీ క్రికెటర్

లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో భారత జట్టు మూడో టెస్టులో ఆడనుంది. రెండో మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన టీమ్‌ఇండియాకు లార్‌డ్స్‌లో మాత్రం పెనుసవాల్ తప్పదు. ఈ క్రమంలో తుది జట్టుపై మేనేజ్‌మెంట్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనని అందరిలోనూ ఆసక్తి పెరిగింది. గత రెండు టెస్టుల్లో అంతగా ప్రభావం చూపించని కరుణ్‌నాయర్‌పై వేటు పడే అవకాశం ఉందని సమాచారం. అతడికి బదులు సాయి సుదర్శన్‌ను తీసుకుంటే మంచిదనే సూచనలూ వస్తున్నాయి. గత టెస్టులో కుల్‌దీప్‌యాదవ్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసినవారూ లార్‌డ్స్‌కొచ్చేసరికి తమ అభిప్రాయాన్ని మార్చుకోవడం గమనార్హం.

"గత మ్యాచ్‌లో ఆసక్తికరమైన సెలెక్షన్లు జరిగాయి. వాటిల్లో కొన్నింటిని నేను అంగీకరించలేదు. చివరికి విజయం సాధించడంతో ఆ నిర్ణయాలన్నింటినీ కవర్ చేసేసింది. సాయి సుదర్శన్‌ను ఒక్క మ్యాచ్‌కే పక్కన కూర్చోబెట్టడం సరికాదు. కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలి. తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కాస్త ఫర్వాలేదనిపించాడు. లార్డ్స్ కోసం ఎంపిక చేసే జట్టులో అతడు తప్పకుండా ఉండాలి. మూడో స్థానంలో కరుణ్ నాయర్ బ్యాటింగ్‌కు వస్తున్నాడు. అతడు అంతగా ప్రభావం చూపించడం లేదు. సాయి సరిగ్గా సరిపోతాడు. కరుణ్ నాయర్ నా లెక్క ప్రకారం నెంబర్ 3 ప్లేయర్ కాదు. మూడో టెస్టులో బ్యాటింగ్ ఆర్డర్‌పై మేనేజ్‌మెంట్ ఇంకాస్త దృష్టి పెడుతుందని భావిస్తున్నా. ఇంగ్లాండ్ బౌలింగ్ ఎటాక్ మరింత దూకుడుగా ఉండే అవకాశం ఉంది'' అని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు.

**కుల్‌దీప్ ఛాన్స్‌పై భిన్నాభిప్రాయాలు**

లార్డ్స్ వేదిక పేసర్లకు అనుకూలం. ఈ విషయంలో మరోమాట ఉండదు. దీంతో భారత తుది జట్టులో స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌కు అవకాశం రావడం కష్టమే. మాజీ పేసర్ వరుణ్ ఆరోన్ అవసరం లేదని చెప్పగా.. పార్థివ్ పటేల్‌తో పాటు దీప్‌దాస్ గుప్తా మాత్రం కుల్‌దీప్ యాదవ్‌కు చోటివ్వాలని సూచించారు. బుమ్రా, కుల్‌దీప్ స్పెషలిస్ట్‌లని.. వారిని పక్కనపెట్టడం సరైంది కాదని పార్థివ్ వ్యాఖ్యానించాడు. పిచ్ నెమ్మదించినప్పుడు చైనామన్ బౌలర్ కీలకంగా మారే అవకాశం ఉందని పార్థివ్ విశ్లేషించాడు.



## టెన్నిస్ ప్లేయర్ జీవితాన్ని చిదిమేసిన 'సోషల్ మీడియా పోస్ట్'!

**గురుగ్రామ్:** హర్యానా రాష్ట్రంలో దారుణం చోటు చేసుకుంది. ఇన్ స్టా రీల్స్ చేసిందని కన్న కూతురి జీవితాన్ని చిదిమేశాడు తండ్రి. టెన్నిస్‌లో ఎంతో భవిష్యత్ ఉన్న 25 ఏళ్ల రాధికా యాదవ్‌ను తండ్రి హత్య చేశాడు. గురుగ్రామ్ సుశాంక్ లోక్ ఫేజ్ 2లో నివాసముంటున్న రాధికా యాదవ్‌ను.. తండ్రి గన్‌తో కాల్చి చంపాడు. ఇన్ స్టా రీల్‌కు సంబంధించి తండ్రీ కూతుళ్ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇన్ స్టా రీల్ ఎందుకు చేశావని ఆగ్రహించిన తండ్రి.. కూతుర్ని నిలదీశాడు. ఈ విషయంపై కూతురు ఎదురు తిరిగింది. దాంతో కోపాన్ని కంట్రోల్ చేసుకోలేని తండ్రి తన వద్ద ఉన్న గన్‌తో కాల్చి హత్య చేశాడు.తన లైసెన్స్‌డ్ రివాల్వర్‌తో కూతుర్ని తన ఇంటి వద్దే కాల్చి చంపాడు. కూతుర్ని చంపడమే లక్ష్యంగా మూడు రౌండ్ల కాల్పులు జరిపాడు. దాంతో తీవ్ర గాయాల పాలై రక్తపు మడుగులో ఉన్న ఆమెను ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. ఆమె మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కూతుర్ని హత్య చేసిన విషయాన్ని తండ్రి అంగీకరించడంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. లైసెన్స్‌డ్ రివాల్వర్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. టెన్నిస్ ఖేలో డాట్ కామ్ ప్రకారం అంతర్జాతీయ టెన్నిస్ ఫెడరేషన్ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో ఆమె 113వ స్థానంలో ఉంది. 2020, మార్చి 23వ తేదీన జన్మించిన రాధికా యాదవ్.. టెన్నిస్‌లో తన భవిష్యత్‌ను ఎతుక్కుంటూ ఒక్కో మెట్టూ ఎక్కుతూ వచ్చింది. ఈ క్రమంలో ఎన్నో పోటీల్లో విజేతగా నిలిచింది. తన భవిష్యత్‌ను మరింత మెరుగులు దిద్దుకునే క్రమంలో తండ్రి చేతిలో ప్రాణాలు కోల్పోవడంపై దేశ వ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది.







# లార్డ్స్ టెస్టు.. తొలి రోజు ముగిసిన ఆట.. ఇంగ్లాండ్ 251/4

**లార్డ్స్ :** ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న మూడో టెస్టు ఆసక్తికరంగా మొదలైంది. బజ్‌బాల్ ఆటతో రెండో టెస్టులో ఓటమిచవిచూసిన ఇంగ్లాండ్.. లార్డ్స్ టెస్టులో పంథా మార్చింది. దూకుడు తగ్గించి ఆచితూచి ఆడుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్.. ఆట ముగిసే సమయానికి 4 వికెట్లు కోల్పోయి 251 పరుగులు చేసింది. జో రూట్ (99 బ్యాటింగ్ ; 191 బంతుల్లో 9 ఫోర్లు) సెంచరీకి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. రూట్‌కు తోడుగా బెన్ స్టోక్స్ (39 బ్యాటింగ్; 102 బంతుల్లో 3 ఫోర్లు) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో నితీశ్ రెడ్డి 2, జడేజా, బుమ్రా చెరో వికెట్ పడగొట్టారు.

**ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు**

తొలి సెషన్‌లో మొదటి గంటలో ఇంగ్లాండ్ ఓపెనర్లు జాక్ క్రాలీ (18; 43 బంతుల్లో 4 ఫోర్లు), బెన్ డకెట్ (23; 40 బంతుల్లో 3 ఫోర్లు) నిలకడగా ఆడారు. బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్ త్రయం వికెట్ కోసం ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదు. దీంతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి బంతినిచ్చి సఫలమయ్యాడు. నితీశ్ తన తొలి ఓవర్‌లోనే బెన్ డకెట్, జాక్ క్రాలీని పెవిలియన్‌కు పంపి ఇంగ్లాండ్‌కు డబుల్ షాకిచ్చాడు. ఓపెనర్లిద్దరూ పంత్‌కే క్యాచ్ ఇచ్చారు. తర్వాత రూట్, పోప్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడగా 83/2తో ఇంగ్లాండ్ లంచ్‌కు వెళ్లింది.రెండో సెషన్‌లో వికెట్లు పడకున్నా భారత బౌలర్ల ఆధిపత్యమే కొనసాగింది. ఈ సెషన్‌లో 24 ఓవర్లు ఆడిన ఆతిథ్య జట్టు 70 పరుగులే చేసింది. ఒక దశలో 28 బంతుల వ్యవధిలో ఇంగ్లాండ్ బ్యాటర్లు ఒక్క పరుగూ చేయలేదు. ఈ సెషన్‌లోనే బుమ్రా బౌలింగ్‌లో వికెట్‌కీపర్ పంత్ చేతి వేలికి గాయమైంది. నొప్పితో విలవిల్లాడిన పంత్.. ఓవర్ పూర్తయ్యాక మైదానాన్ని వీడాడు. టీ విరామ సమయానికి ఇంగ్లిష్ జట్టు 153/2తో నిలిచింది.

**తొలి బంతికే వికెట్.. సెంచరీ కోసం రూట్ నిరీక్షణ**

చివరి సెషన్‌లో తొలి బంతికే భారత్‌కు వికెట్ లభించింది. అర్ధ శతకానికి చేరువైన పోప్‌ని జడేజా వెనక్కి పంపాడు. పోప్.. సబ్‌స్టిట్యూట్ వికెట్‌కీపర్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చాడు. కాసేపటికే బ్రూక్‌ను బుమ్రా క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఈ క్రమంలో రూట్, స్టోక్స్ మరో వికెట్ పడకుండా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. ఈ జోడీ అబేధ్యమైన మూడో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. ఇక చివరి ఓవర్ మొదలయ్యేసరికి 96 పరుగులతో స్ట్రైకింగ్‌లో ఉన్న రూట్.. సెంచరీ చేసేలా కనిపించాడు. మొదటి మూడు బంతుల్లో రెండు పరుగులు చేసిన అతను నాలుగో బంతికి సింగిల్ తీయడంతో 99 పరుగులు అయ్యాయి. తర్వాత రూట్‌కు స్ట్రైక్ రాలేదు. దీంతో సెంచరీ కోసం రూట్ రెండో రోజు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.




# ఆగస్టు 29 నుంచి ప్రొ కబడ్డీ లీగ్

**ముంబై:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్ ఈ ఏడాది ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానుంది. ఇటీవల పీకేఎల్ వేలం ముగియగా... అన్ని ఫ్రాంచైజీలు జట్లను సిద్ధం చేసుకున్నాయి. త్వరలోనే వేదికలతో పాటు సీజన్ షెడ్యూల్‌ను విడుదల చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

'12 ఫ్రాంచైజీలు వేలంలో తమ తమ జట్లను బలోపేతం చేసుకున్నాయి. 12వ సీజన్ కోసం అన్నీ జట్లు సమాయత్తమవుతున్నాయి. గతం కంటే మరింత రసవత్తరంగా మ్యాచ్‌లు జరగడం ఖాయం' అని నిర్వాహకులు వెల్లడించారు. మే 31, జూన్ 1న ముంబై వేదికగా పీకేఎల్ వేలం పాట జరగగా... రికార్డు స్థాయిలో 10 మంది ఆటగాళ్లు కోటి రూపాయాల కంటే ఎక్కువ ధర దక్కించుకున్నారు. వచ్చే నెల ఆఖరులో ప్రారంభం కానున్న పీకేఎల్‌లో హర్యానా స్టీలర్స్ డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది. ఇక గత సీజన్‌లో 22 మ్యాచ్‌లాడిన తెలుగు టైటాన్స్... 12 విజయాలు, 10 పరాజయాలతో పట్టికలో ఏడో స్థానానికి పరిమితమైంది.



